తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
09 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# రాంగ్ రూట్లో ప్రయాణం..

## ఎదుటి వారికి ప్రాణ సంకటం..

- ట్రాఫిక్ రూల్స్ పాటించండి.. సురక్షితంగా గమ్యానికి చేరుకోండి..
- నేనింతే.... నన్ను ఎవరూ ఆపలేరు..
- హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించండి.. ప్రాణాలను రక్షించుకోండి..
- నా రూటే సపరేటు.. ఎన్నో కుటుంబాలకు తీరని లోటు..







ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అడ్డ దిడ్డంగా వాహనాలు నడపడం వల్ల అనేక రకాల ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయి. ఇవి వ్యక్తిగతంగా, సమాజానికీ, ఆర్థికంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. నేనింతే ..నన్ను ఎవరూ ఆపలేరు... అనే భావన ఆర్థికంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తుల వల్ల కలిగే ప్రమాదాలతో ఎదుటి వారి ప్రాణం ఖరీదు, చట్టాన్ని ఉల్లంఘించడం లాంటి అనేక అనర్థాలకు దారితీస్తుంది. ఇదే తనకు కానీ తన సహచరులు, బందు వర్గాలకు ప్రమాదం జరిగితే అప్పుడు చట్టం న్యాయం ఎదుటి వారి తప్పు గురించి మాట్లాడుతారు. మనం చేసేటప్పుడు ఆ విచక్షణ ఎందుకు గుర్తుకు రావడం లేదో ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**మణుగూరు డిసెంబర్ 08 (జనం సాక్షి):**

**నిబంధనలు బేఖాతర్:**

సరైన అవగాహన, భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకుండా లైసెన్సులు పొందటం. వాహనాలు ఇష్టానుసారంగా నడపడం... ఏంటని అడిగితే నేనెవరో తెలుసా..మా నాన్న ఎవరో తెలుసా...బ్యాక్ గ్రౌండ్ తెలిసే ఆపవా ఇలాంటి వాళ్ళని వదిలేసి మాములు వ్యక్తులకు జరిమానాలు.. అతి ఉత్సాహం, అతి వేగంతో నిబంధనలు పాటించని వాళ్ళతో రోడ్డు ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగొచ్చు. వాహనదారులే కాకుండా పాదచారులు, ఇతర ప్రయాణికులు కూడా ప్రమాదాలకు గురవుతారు. దానివల్ల గాయాలు, వైద్య ఖర్చులు పెద్ద ప్రమాదాల వల్ల మిగతా 7లో..



# కాంగ్రెస్ పార్టీకి షాక్

**-ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

**-బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం**

**-ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం**

**- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

పి.ఏ.పల్లి/గుడిపల్లి,డిసెంబర్ 8

బిఅర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి తోపాటు 60మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు

మిగతా 6 లో..

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిపల్లె అభివృద్ధి చెందాలి

**◆పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**






టేకులపల్లి, డిసెంబర్ 8 (జనం సాక్షి):

ఇల్లందు నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి పల్లె అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, అందుకు రానున్న నాలుగేళ్లలో ప్రణాళికలతో నిధులు కేటాయింపు జరిపి అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీ ల్లో ఆదివారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాత తడికలపూడి,స్టేషన్ తడికలపూడి,ముత్యాలం పాడ్ క్రాస్ రోడ్డు,సులానగర్,చింతల్లంక,తొమ్మిదో మైలు తండా,బేతంపూడి,సామ్యా తండా,బోడు, పాతర్ల గడ్డ, బండవారి గుంపు,మొక్కంపాడు తదితర గ్రామ పంచాయతీల్లో కోటీ 63 లక్షల రూపాయల ఎన్ఆర్ఐజీఎస్ నిదులతో ఆయన చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రతి గ్రామంలో మహిళలు, ఆయా గ్రామ ప్రజలతో ముచ్చటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నవీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఈది గణేష్,బండ్ల రజినీ, మాజీ ఎంపీపీ బానోతు మౌనిక శంకర్, లాకావత్ లలిత శ్రీను, ఖాదర్ బాబు, బండ్ల శ్రీను, మోకాళ్ళ పోషాలు, ఇస్లావత్ రెడ్డి నాయక్, గడ్డం మధు రెడ్డి,రాసమల్ల నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, అన్నారపు రవికుమార్, కుంజ వీరభద్రం, పోదెం సుధీర్, ఈసం రవీందర్,పూజారి సతీష్, మేకలస్వామి, వసంతరావు,సొసైటీ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,ఉప సర్పంచులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఇంకెంతకాలం కార్మికుల శ్రమ దోపిడి

## తెలంగాణ రాష్ట్రంలో కార్మిక శాఖకు మంత్రి లేరు

## కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు



**ఇల్లందు డిసెంబర్ 09 (జనంసాక్షి):** బొగ్గు పరిశ్రమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్నది యదేచ్ఛగా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతున్నది. ఈ దోపిడీ ఇంకెంతకాలం తెలంగాణ రాష్ట్రంలో సంవత్సర కాలం నుండి కార్మిక శాఖకు మంత్రి లేదు, చట్టాలను బేఖాతరు చేస్తున్న సింగరేణి యాజమాన్యం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీని అమలు చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, %ఖజ×% రాష్ట్ర కమిటీ ఈనెల 13న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పోరాటాలకు పురిటి గడ్డైన ఇల్లందు జెకె సివిల్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద మీటింగ్ జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకొచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నది. మేము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నిస్తున్నాం. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అవసరం లేదన్నారు. ఇప్పుడు జీతాల పెరుగుదల ప్రకటన చేసిన నోటి మాట సహాయమే నని అన్నారు. ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన మాట నిలబడతది తప్ప రాష్ట్ర ప్రభుత్వం మీద ఈ బడ్జెట్ పడే అవకాశం లేదన్నారు. వేతనాల పెంపుదల నిర్ణయం ఈ అసెంబ్లీ సమావేశాలలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల 13వ తారీకు చలో అసెంబ్లీ పిలుపుకు కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని తమ వేతనాలు పెంచుకునేందుకు ప్రభుత్వ మీద ఒత్తిడి తెచ్చేందుకు సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు చలో అసెంబ్లీకి తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, గాదె రాజేశ్వరి, భూక్య విజయ చారి లింగమూర్తి తరుణ్, మంజు, ప్రణయ్, మల్లికా, సైదా, లలిత్ కుమార్, లక్ష్మణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### సత్తుపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి పరిచింది

# ఎవరో బహిరంగ చర్చకు సిద్ధం - మండల బి ఆర్ ఎస్



**పెనుబల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి)** గడిచిన 15 సంవత్సరాలుగా మూడు పర్యాయాలు సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచింది ఎవరో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలుసని, అభివృద్ధిపై పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు , ఆదివారం పెనుబల్లి మండలం వియ్యం బంజర్ లో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వంగా గిరిజాపతిరావు నివాస గృహంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంజరిగింది, ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేశారని అన్నారు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేజిక్కిచ్చుకున్న విషయాన్ని ప్రజలకు తెలియజేస్తున్న సండ్ర వెంకట వీరయ్య పై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు, ప్రశ్నించే దాన్ని జీర్ణించుకోలేని కొందరు స్వార్ధ పూరిత రాజకీయాలు చేస్తున్నారనిఅన్నారు, సండ్ర పై తప్పుడు ఆరోపణలు చేసే ముందు అభివృద్ధి పనులు గుర్తుకు రావడం లేదా అని అన్నారు, పెనుబల్లి మండలంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేశారని అన్నారు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు,ప్రభుత్వ వైద్యశాలలను వంద పడకల వైద్యశాలలుగా ఆధునీ కరించిన విషయం తెలియదా అని అన్నారు, గ్రామాలలో ఎక్కడ చూసినా సిసి రోడ్లు, బిటి రోడ్లు,కమ్యూనిటీ హాళ్ళు , పల్లె దవాఖానాలు, రైతు వేదికలు, బి ఆర్ఎస్ హయాంలో వచ్చాయాని అన్నారు, గంగదేవిపాడు, ఎల్ ఎస్ బంజర్ బ్రిడ్జ్ లు మరికొన్ని బీటీ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులతో భూమి పూజ చేసిన పనులకు, నేటికీ నిధులు మంజూరు చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనం అని అన్నారు, దళితుల ఆత్మగౌరవం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రపంచం గర్వపడేలా నిర్మించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు, ఈ సమావేశంలో చెక్కిలాల లక్ష్మణరావు, మందడకు అశోక్ కుమార్, టీవీ రామారావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, నరుకుళ్ల రాధాకృష్ణ, కొప్పుల గోవిందరావు, గౌస్ పాషా,తావు నాయక్,మల్లెల శ్రీనివాసరావు,లగడపాటి శ్రీను, చలపతిరావు, ఏటుకూరి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గరిడేపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** గరిడేపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హాయ్ రా రేగేళ్లతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గతంలో విద్యార్థులు గా ఉన్న మీరు మీ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతా రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి దయాకర్ ,రామ్ రెడ్డి ప్రభాకర్, దయాకర్ , వెంకటమ్మ, రవీందర్ తోపాటు పూర్వ విద్యార్థులు విద్యార్థులు బాల సైదులు, వేణుగోపాల్ గౌడుగు సైదులు, రామాంజనేయులు, నజీర్ సోనీ బి బి జానీ, సరస్వతి పావని, నాగమణి ,నాగేంద్ర, కైక, రజిని తదితరులు పాల్గొన్నారు.



# ముకుందాపురం హైస్కూల్లో మరువలేని అనుబంధాలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ఇల్లందు డిసెంబర్ 9 (జనంసాక్షి): ముకుందాపురం హైస్కూల్లో 1996 2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ముకుందాపురం హైస్కూల్ నందు 2001వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు %ఎవీ ణ%. కృష్ణారావు, ప్రసాద్ రావు, సత్యనారాయణ మున్నాపు, నూర్జహాన్ బేగం, సునంద, పొట్టయ్య, ఉపాధ్యాయులు తమ అమూల్యమైన సందేశా లను అందించారు పూర్వ విద్యార్థుల వారి అమూల్యమైన సందేశాలు అందించారు ముకుందాపురం స్కూల్ అప్పటి తీయటి అను భవాలను అందించారు 2001 సంవత్సరంలో సుమారు 40 మంది విద్యార్థులు పదోతరగతిని పూర్తిచేసుకుని తిరిగి వెళ్లిన విద్యార్థులు అందరూ కలిసి ముకుందా పురం స్కూల్ తీయటి జ్ఞాపకంగా 2001వ బ్యాచ్ తరపున వాలీబాల్ కిట్టను ఇవ్వడం జరిగింది, అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది, స్కూల్ ఆవరణంలో హరితహారం ప్రోగ్రాం ఏర్పాటు, చేసి కొన్ని మొక్కలను పూర్వ విద్యార్థులతో నాటడం జరిగింది, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన ఒక్కొక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణంలో ఉండడం ప్రధానంగా తరగతి విద్యార్థులు కలవడం హర్షించదగిన విషయం అన్నారు, అనంతరం భోజనం కార్యక్రమాలు చేసి తీయటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు చివరిగా ఆటపాటలతో గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జనార్ధన్, ఆర్ వి చారి, తోకల రమేష్, బాలాజీ, రమేష్ ,వీరభద్రం, నరేష్, సురేష్ ,నాగార్జున, శైలజ, రజిని, సుభద్ర, రమాదేవి, శ్రీలత, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పగిల్ల లచయ్య మరణం బాధాకరం

## ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి..

**నాంపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి)** నాంపల్లి మండలం మెల్లవాయి గ్రామానికి చెందిన పగిల్ల లచయ్య గారు మరణించారని విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మెల్లవాయి గ్రామానికి చేరుకొని లచయ్య పార్థివ దేహనికి పూల మాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అంత్యక్రియల కొరకు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ వేముల మల్లయ్య, గట్ల శేఖర్ రెడ్డి,చింతల ప్రసాద్,వేముల కిరణ్,పగిల్లా సతీష్ తదితరులు ఉన్నారు.



# ప్రజా పోరాటాల్లో 'విక్రమ్' మార్క్

## నిర్బంధాలను ఎదురించిన ఉద్యమ సూరీడు





- ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం
- సమస్య ఏదైనా నేనున్నానంటూ ముందుకు
- ఖమ్మం రాజకీయాలపై "విక్రమ్" మార్క్

సుభాన్ షేక్, (ఖమ్మం జిల్లా ప్రతినిధి):

*వై. విక్రమ్.. ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రంలో పరిచయం అక్కర్లేని పేరు.. విద్యార్థి నాయకుడిగా.. నిర్బంధాలను ఎదిరించిన యోధుడిగా.. కమ్యూనిస్టు నాయకుడిగా.. ఎదిగిన తీరు అనిర్వచనీయం.. ఖమ్మం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా.. ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే ధ్యేయంగా.. సాగిన జీవితం.. ఆదర్శ వివాహంతో పలువురికి ఆదర్శంగా నిలిచారు.. సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా యనమదల విక్రమ్ ఎన్నికైన సందర్భంగా జనం సాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..*



### పాఠశాల నుంచే పోరాటాల వైపు..

బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన యనమదల జోషి - లీల దంపతులు సీపీఎం పార్టీ సానుభూతి పరులు. వీరిది పార్టీ కుటుంబం కావడంతో సహజంగానే విక్రమ్ లో దూకుడు స్వభావం ఉండేది. పాఠశాల స్థాయిలోనే విద్యార్థి సమస్యలపై పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ను వేదికగా చేసుకున్నారు. ఇంటర్మీడియట్ కోసం ఖమ్మంలోని సిద్ధారెడ్డి కాలేజీలో చేరారు. ఇక్కడ సైతం ఎస్ఎఫ్ఐకి కళాశాల ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. నిత్యం విద్యార్థులతో మమేకమవుతూ విద్యారంగ సమస్యల పట్ల పోరాడేవారు. ఉపకార వేతనాలు, కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పన తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ విద్యార్థులకు అండగా నిలిచేవారు.

### సమస్యల పరిష్కారమే ధ్యేయం.. పోరాటాలే ఊపిరి..

2000 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్న విక్రమ్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలనే మార్గంగా ఎంచుకున్నారు. స్వతహాగా దూకుడు స్వభావం ఉన్న విక్రమ్ నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనం, నాటి మంత్రుల ఘోరావ్ వంటి పోరాటాలు చేస్తూ సిపిఎం కార్యకర్తలకు అండగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, తమ్మినేని వీరభద్రం తదితర నాయకుల ఆదర్శాలను వంట పట్టించుకుని, సిపిఎం జిల్లా నాయకుడు దొండపాటి నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో ప్రజాక్షేత్రంలో ప్రజాక్షేత్రంలో పోరాటాలకు ఊపిరిలూదారు. సమస్య ఏదైనా వాటి పరిష్కారంలో, పోరాటంలో నిత్యం ముందుండే విక్రమ్ పై నాటి ప్రభుత్వం అనేక కేసులు బనాయించింది. 2000 సంవత్సరంలోనే ఈయనపై రౌడీషీట్ ఓపెన్ చేసి నిర్బంధాలకు గురిచేసింది. ఉద్యమంలోకి వచ్చిన రెండు ఏళ్లలోనే రౌడీషీట్ ఓపెన్ చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. 2002 నుంచి డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి గా పనిచేశారు. ఈ సమయంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం ఖమ్మం నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆమరణ నిరాహార దీక్షలో విక్రమ్ సైతం పాల్గొని దీక్ష చేశారు. 2005 సంవత్సరంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాటి నుండి 9 ఏళ్ల పాటు ఆ బాధ్యతల్లో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు. నాటి తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో 2004 లో జరిగిన విద్యుత్ ఉద్యమం జిల్లా సిపిఎం పార్టీకి ఎప్పటికీ మరువలేనిది. యువ నాయకుడిగా గుర్తింపు పొందిన విక్రమ్ ఈ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాం. 2014 సంవత్సరంలో జరిగిన భూ పోరాటంలో పాల్గొన్న విక్రమ్ రెండుసార్లు జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. 2005 సంవత్సరంలో బీసీ కుటుంబానికి చెందిన సుభాషిణిని ఆదర్శ వివాహం చేసుకున్నారు. ఆమె సైతం సిపిఎం అనుబంధ ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్‌లో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతోంది.




### అజయ్‌పై అవిశ్రాంత పోరాటం

పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుంచి ఆయన విధానాల పట్ల విక్రమ్ అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించారు. పువ్వాడ మంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మంలో ఆయనకు వ్యతిరేకంగా ప్రజల సమస్యలపై గొంతెత్తిన చరిత్ర విక్రమ్‌కే ఉంది. అజయ్ కు వ్యతిరేకంగా ఏ పార్టీ అయినా, నాయకుడైన మాట్లాడాలంటే భయపడే రోజుల్లో విక్రమ్ చూపించిన తెగువ ఖమ్మం నియోజక వర్గంలోని యువత మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్న పెద్ద కలిపి మొత్తం 14 కేసులు విక్రమ్ పై పోలీసులు నమోదు చేశారు. ఖమ్మం కొత్త బస్టాండ్ నిర్మాణంలో, పాత బస్టాండ్‌ను తిరిగి ఓపెన్ చేయడంలోనూ విక్రమ్ పాత్ర మరువలేనిది. ఖమ్మంలో బస్టాండ్ అంటే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సిపిఎం నాయకుడు వై. విక్రమ్ పేర్లే గుర్తొస్తాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై చేసిన పోరాటం జిల్లా ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు. ఈ క్రమంలో నాన్ వెలబుల్ కేసు సైతం పోలీసులు నమోదు చేశారు. సిపిఎం పార్టీపై ఎవరైనా విమర్శలు చేస్తే విక్రమ్ వారిపట్ల దూకుడుగా వ్యవహరి ంచేవాడు. సోషల్ మీడియా వేదికగా విక్రమ్ సంధించే ప్రశ్నలు నేటి రాజకీ య వ్యవస్థపై ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి. పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారియర్ లా పార్టీ కోసం పని చేస్తున్నాడు. నేటి యువతను సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులను చేసే విధంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగిస్తున్నారు.

### దళిత, మైనారిటీలకు అండగా...

సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న విక్రమ్ దళితులు, మైనార్టీలకు అండగా ఉంటూ వారికి భరోసా కల్పించేవారు. బిజెపి, అనుబంధ సంఘాలు ప్రజల ఆహారపు అలవాట్లపై సాగిస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా 2014లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో పెద్దకూర పండగ నిర్వహించారు. దీనిలో విక్రమ్ కీలకంగా వ్యవహరించడంతో, బిజెపి శ్రేణులు విక్రమ్ స్వగ్రామం రావినూతలలోని ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించాయి. అయినప్పటికీ వారికి ఎంత మాత్రం భయపడకుండా తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డారు.

### సేవా నిరతి

- నిత్యం పోరాటాలతో తీరిక లేకుండా గడిపే విక్రమ్‌లో సమాజం పట్ల ఎంతో బాధ్యత కనిపించేది. ఓవైపు పోరాటాలు చేస్తూనే, మరోవైపు సమాజానికి ఏదైనా బలమైన కాంక్షతో 2002లోనే ఖమ్మం నగరంలో మంతెన సత్యనారాయణరాజుతో ప్రజలకు ప్రకృతి ఆహారపు అలవాట్లపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించేవాడు. నాలుగేళ్లపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది.
- 2003వ సంవత్సరంలో చేగువేరా బ్లడ్ డొనేట్ క్యాంపు అనే సంస్థకు శ్రీకారం చుట్టి ఆపదలో ఉన్నవారికి రక్త బంధువయ్యారు.
- 2004 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించారు.
- 2017 నుండి బోడెపుడి విజ్ఞాన కేంద్రంతో కలిసి సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి శనివారం మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. బిపి, షుగర్ పేషెంట్లకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకి అందిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలిచాడు. ఈ మెడికల్ క్యాంపులో ప్రతినెల సుమారు 500 మంది వైద్య సేవలను పొందుతున్నారు. బీపీ, షుగర్ మాత్రమే కాకుండా ప్రతినెల ఖమ్మం లోని ప్రముఖ హాస్పిటల్ వైద్యుల సహాయంతో ఇతర వైద్య సేవలు అందిస్తూ ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు.





## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

**బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి..**

సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి పరామర్శించి 100 కేజీల బియ్యాన్ని అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాలకుర్ల లింగస్వామి, పాలకుర్ల సాయి,మరసాని సాయి,బత్తిని అజయ్, ఏనుగు శివ,చదురువెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు వీరమల్ల పరమేష్ కు పరామర్శ



పి.ఏ.పల్లి,డిసెంబర్ 8 (జనంసాక్షి): పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన వీరమల్ల పరమేష్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఉన్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏ.వి.రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య క్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు.వీరమల్ల పరమేష్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ జీ.భీమనపల్లి ఎంపిటిసి ఎల్గూరి మధుసూదన్ రెడ్డి,మైలు వెంకట్ రెడ్డి,పల్లె సత్యనారాయణ, మెగావత్ శ్రీరామ్,గండు సాలయ్య,మద్దిమడుగు అచ్యుత్ కుమార్, వీరమల్ల సతీష్ కుమార్,గురు ప్రసాద్,మద్దిమడుగు కరుణయ్య,గండు సుధాకర్,గ్యార వినోద్,గండు సైదులు తదితరులు ఉన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సంఘ సంయుక్త సమావేశం

బూర్గంపహాడ్ డిసెంబర్ 08 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం



సారపాక మేజర్ గ్రామ పంచాయతీ భాస్కర్ నగర్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం లంబాడి హక్కుల పోరాట సంఘం సంయుక్త సమావేశం ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్ హాజరై ఆయన మాట్లాడుతూ భాస్కర్ నగర్ లో ఎస్టీ లంబాడీలను ఫారెస్ట్ అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తూ, గత 30, 40 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకునే వారిని భయ భ్రాంతులకు గురి చేస్తు, వారిపై అక్రమ కేసులు పెడుతూ పట్టా భూముల్లో మొక్కలు నాటి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గిరిజనులకు భూమి పట్టాలు ఉన్న ఫారెస్ట్ అధికారులు మామూళ్ళు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల తరపున మేము ఎలాంటి పోరాటానికైనా లంబాడి హక్కుల సాధనకు సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందియా ప్రవీణ్, రాంబాబు, సురేష్, జగన్, వెంకన్న, లచ్చిరాం, గ్రామ పెద్దతులు తదితరులు పాల్గొన్నారు.



## పానుగోడు గ్రామంలో బయోగ్యాస్ ప్లాంట్ సందర్శన

గరిడేపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి): కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయానికి చెందిన అగ్రికల్చర్ విద్యార్థులు ఆదివారం పానుగోడు గ్రామంలోని మేకల వీరయ్య నాగలక్ష్మి గృహము నందు బయోగ్యాస్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ ప్లాంట్ 1984లో సబ్సిడీ ఆధారంగా స్థాపించబడింది. ఈ ప్లాంట్ లో రెండు భాగాలు ఉన్నాయి.ఇన్లెట్ ప్రవేశం అవుట్ లెట్ నిష్క్రమణ ఇక్కడ గేదెల పేడను ఉపయోగించి గ్యాస్ ను ఉత్పత్తి చేస్తారు. ఇది పది మంది కుటుంబానికి సరిపడా గ్యాస్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్లాంట్ వీరి దగ్గర నలభై ఏళ్లుగా నిరంతరం పనిచేస్తూ పర్యావరణ హితమైన ఇంధనాన్ని అందిస్తోందని ఇది గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైన రీత్యా నిలకడైన గ్యాస్ సరఫరా చేయడంలో మంచి ఉదాహరణగా నిలిచిందన్నారు .ఈ కార్యక్రమంలో దీప్తి, గాయత్రి, గౌతమి, కీర్తి ,లక్ష్మీ ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా స్వంత జిల్లాలకు పంపించండి

**పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ ల ను వెంటనే మంజూరు చేయాలి**

**పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి**

**జిల్లా మహాసభలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**

**టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చు మల్ల వెంకన్న**





మోత్కూర్, డిసెంబర్ 7 (జనంసాక్షి) ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉద్యోగుల అందరిని ,సొంత జిల్లాలకు పంపించాలని, టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చు మల్ల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 317 మంది బాధితులకు సత్వరం తమ సొంత జిల్లాలకు పంపించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను, వెంటనే మంజూరు చేయాలన్నారు. పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. టి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా కడెం సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా మునిపంపుల గ్రామానికి చెందిన ఉయ్యాల బిక్షమయ్య ల ను ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా పంతంగి సత్తయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, కొంచెం నరసింహ, మంజుల, సంగెం రవి తదితరులు పాల్గొన్నారు.

## కోతికి అంత్యక్రియలు

గరిడేపల్లి, డిసెంబర్ 8 (జనం సాక్షి): కోతికి అంత్యక్రియలు జరిగిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. మృతి చెందిన కోతి కి పూలమాలవేసి గ్రామ వీధుల్లో మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్రి వీరస్వామి, చెరుకుపల్లి అంజయ్య, నల్లగొండ బిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాజీ రామకృష్ణ(వెంకటేశ్వర స్వామి) దేవాలయ నూతన కమిటీ నియామకం

చౌటుప్పల్,డిసెంబర్ 08,(జనంసాక్షి): చౌటుప్పల పట్టణంలో వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ (వెంకటేశ్వర స్వామి)దేవాలయం నూతన కమిటీని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్ష,సభ్యులు మరియు పుర ప్రముఖుల సమక్షంలో నూతన కార్య వర్గాన్ని నియమించారు. నూతన అధ్యక్షులుగా నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు, ఊదరి శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శిగా ఊదరి శంకర్, కానుగు శేఖర్ ముదిరాజ్,ప్రచార కార్యదర్శి తొర్పునూరి మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎలుకరాజు నాగరాజు (మల్లేష్) మరియు ఇతర సభ్యులను నియమించారు.అనంతరం నూతన కమిటీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజును కలిశారు. వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అలాగే పట్టణంలోని ప్రముఖులు సహకరించి త్వరలో జరగబోయే కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలపై పోరాటం చేయాలి

**యాకూబ్**



గరిడేపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి): రాయినిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ కోలా నాగమణి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. డిసెంబర్ 16, 17 న కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కారం కోసం వంట మార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నలభై నాలుగు చట్టాలను నాలుగు చట్టాలుగా క్రోడీకరించి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ఎనిమిది గంటల పని దినం పోయి పదహారు గంటల పనిని వస్తుందని అన్నారు. గత టిఆర్ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ఆలంబిస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ లకి ప్రభుత్వం ఇచ్చేది ఒక గుడ్డు కి ఐదు రూపాయలు మాత్రమే ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనసాల్సి వస్తుందని యాకూబ్ అన్నారు. ఏజెన్సీలకు ఇప్పటికైన వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేబర్ కోర్ట్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బానోతు విజయ, సురబమ్మ, నాగలక్ష్మి, జ్యోతి, కోల నాగమణి, ఎడవెల్లి పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం

## హామీలు కాదు అమలులో చూపాలి



కారేపల్లి, డిసెంబర్08(జనంసాక్షి) : రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి మండలం చర్లపల్లి, మాణిక్యారం గ్రామాలలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పనిముట్లు ఇవ్వాలని పోస్ట్ కార్డు ద్వారా రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అర్హులైన రైతు లకు రుణమాఫీ కాలేదని రూ. 2లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు కూడ మాఫీ వెంటనే చేయాలని లేఖలో కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపుతున్నాయని విమర్శించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడానికి చట్టబద్ధ చేస్తానని విద్యుత్ నియంత్రణ బిల్లు ఉప సంహరిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. దీనిపై రైతు సమాఖ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమం నడుస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో అలసత్వం ప్రదర్శించిందని విమర్శించారు రైతు సమస్యలపై దశలవారు ఉద్యమాన్ని చేపట్టినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కరపటి సీతారాములు, కల్తి రామచంద్రు, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకన్న, బత్తుల శేఖర్, ఎల్లెబోయిన వీరబాబు, పాయం ఎర్రయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి జిఎంని కలిసిన ఏఐటీయూసీ నాయకులు

ఇల్లందు డిసెంబర్ 09 (జనం సాక్షి): ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం వీసం కృష్ణయ్యను ఆదివారం ఏఐటీయూసీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.పూసపల్లి నూతన ఓసీనీ త్వరగతిన ప్రారంభించాలని.ఓసీ భూనిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలని కోరారు. జిఎం వారి సమస్యలకు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదాన బిక్ష



ఆళ్లపల్లి డిసెంబర్ 8 (జనంసాక్షి) అయ్యప్ప భక్తులకి అన్నదాన భిక్ష మండల కేంద్రంలోని రామాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త అబ్బు నాగేశ్వరరావు ,జానకమ్మ దంపతుల కుమార్తె అనూష ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరిశేట్టి శ్రీనివాసరావు, వజ్రం రామాలయం పెద్దలు నరేడ్ల వెంకన్న, శ్రీనివాస్, ముత్యమాచారి, నరేడ్ల ప్రవీణ్, కృష్ణ ,బూరుగడ్డ రాములు ,సిరి నోముల శ్రీనివాస్, సతీష్, రామకృష్ణ ,అయ్యప్ప మాల ధరించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనాలపై అవగాహన మల్లారెడ్డి విశ్వవిద్యాలయం విద్యార్థినీలు

గరిడేపల్లి, డిసెంబర్ 8 (జనం సాక్షి): యాసంగిలో అన్ని స్వల్పకాలిక రకాలు వేసుకోవచ్చని చలి ఉధృతిని బట్టి పంటకాలం 15 నుండి 30 రోజులు వరకు పెరుగుతుందని చలికి ప్రత్యేక యాజమాన్యం పాటించాలన్నారు.ఉత్తర మధ్య దక్షిణ తెలంగాణ లకు వివిధ వ్యవసాయ వాతావరణ అనుకూలిత రకాలు సిఫారస్ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం హైదరాబాద్ కి చెందిన విద్యార్థినీలు గీతిక ,శ్రీవర్ధిని,నందినీ,లావణ్య, హరిణీ, హిరణ్మయి, కృష్ణవేణీ, మేఘన,రైతులు బధ్యా నాయక్, ప్రసాద్,జి.లింగయ్య,శ్రీను, కృష్ణమూర్తి,మెక్కల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





## పాల్వంచ సినీగాయకుడు ఘంటసాల జయంతి వేడుక

పాల్వంచ, డిసెంబర్ 08 (జనంసాక్షి) : పాల్వంచ లోని పూర్ణ టి స్టాల్ సెంటర్‌లో గాన గంధర్వుడు, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు 103వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఖాశిం మెగా ఈవెంట్స్, శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాకారులచే ఘంటసాల సినీ గాన లహరి కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రమార్క్‌ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఘంటసాల తన గానంతో తెలుగు రాష్ట్రాలలోనే గాక ప్రపంచ ప్రఖ్యాతి గడించారని ఆయన మరణించి ఏళ్ళు గడుస్తున్నా ఇంకా ప్రజలు గుర్తుపెట్టుకొని జయంతులు, వర్ధంతులు నిర్వహించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాఘువ, కొండెం వెంకన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మంతపూరి రాజ్‌గౌడ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, డిసిసిబి వైస్ చైర్మన్ కొంపల్లి , ఉద్యమ కారులు, సంఘ నాయకులు మంజూరి అలీ, గొడ్ల మోహన్‌రావు, నందిఅవార్డు గ్రహీత పాకలపాటి రాజయ్య చౌదరి, ఎస్‌కె ఖాశిం, ఎస్‌కె భాషా, సైదులు, రసూల్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ, డిసెంబర్ 08 (జనంసాక్షి) : మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి గుడి)కు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అమ్మవారికి దర్శించుకొనేందుకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. తమను చల్లంగా చూడాలని పలువురు అమ్మవారికి బోనాలు సమర్పించగా మరికొందరు అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారికి పూజలు చేసితీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

**అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ కమీషనర్**

పాల్వంచ పెద్దమ్మ తల్లిని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి రజనీకుమారిలు కమీషనర్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజ అనంతరం వారికి అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు. అనంతరం ఆలయంలో నిర్మాణ అవుతున్న శివాలయం, కమ్యునిటిహాల్‌ను పరిశీలించారు.

## కలుపు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



పాల్వంచ, డిసెంబర్ 08 (జనంసాక్షి) : కలుపు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నాగారం కాలనీకి చెందిన భూక్యా వీరు(40) మద్యానికి బానిసై పనికి వెళ్ళకుండా భార్య లక్ష్మిని మద్యానికి డబ్బులు ఇవ్వమని అడిగాడు. తన వద్ద లేవని భార్య చెప్పడంతో క్షణికావేశంలో ఇంట్లో గుర్తు తెలియని కలుపుమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హుటాహుటీన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ వీరు మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ సుధకార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ఎచేస్తున్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



పాల్వంచ, డిసెంబర్ 08 (జనంసాక్షి) : పురుగు మందు సేవించి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ప్రభాత్‌నగర్ గ్రామానికి చెందిన పద్దం సరిత(33) మద్యానికి బానిసై ప్రతీరోజు మద్యం త్రాగుతుంది. మద్యం త్రాగవద్దని ఫిర్యాది అయిన పద్దం మూడయ్య సరితను మందలించాడు. దీంతో శనివారం రాత్రి పురుగుమందు త్రాగి పిట్స్ వచ్చినట్లు చేయగా కుటుంభీకులు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మరణించింది. ముడయ్య ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ హరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైరా నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలి

కారేపల్లి, డిసెంబర్08(జనంసాక్షి) : అభివృద్ధిలో వెనకబడిన ఏజన్సీ నియోజవర్గమైన వైరా కు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్



చేశారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక నీటి వసతులతోనే నియోజకవర్గ రైతులు వ్యవసాయాన్ని చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిపై పాలకులు నియోజకవర్గ ప్రజలను ఊరిస్తున్నారు తప్ప నీళ్లు రప్పించటం లేదని విమర్శించారు. విద్య, వైద్యం, మౌళిక వసతుల కల్పనలో సైతం వెనకబాటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పోడు సమస్య అధికంగా ఉందని పోడు రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవటం ద్వారా సీపీఐ(ఎం) ప్రజా సమస్యలు పరిష్కారం చూపుతుందన్నారు. ఈనెల 11 సిపిఐ(ఎం) వైరా డివిజన్ మహాసభలు కొనిజర్ల మండలం సింగరాయపాలెం జరపనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేసంలో సీపీఐఎ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జ రామారావు, తలారి దేవప్రకాష్, దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, తేజావత్ చందర్, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు

# రాంగ్ రూట్లో ప్రయాణం.. ఎదుటి వారికి ప్రాణ సంకటం..

తీవ్ర గాయాలు సంభవించి శాశ్వత వైకల్యాలకు దారితీస్తాయి.వైద్య ఖర్చులు పెరిగి ఆర్థిక భారం ఏర్పడితే ఎవరు బాధ్యులు…ఇదికాక. ట్రాఫిక్ జామ్‌లు,అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోవచ్చు.సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక పనులలో జాప్యం జరుగుతోంది. అంబులెన్స్ లాంటి వాహనాలలో ఉన్న వ్యక్తులకు ప్రాణనష్టం జరగవచ్చు.ట్రాఫిక్ ఉల్లంఘన ఫలితంగా జరిమానాలు, చలానా వల్ల జరిగిన నష్టం ప్రాణం తిరిగి వస్తుందా….ట్రాఫిక్ నిలిచిపోవడం వల్ల వాహనాల నుంచి కాలుష్యం ఎక్కువగా ఉత్పత్తి అవడంతో వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం కారణంగా పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి.

రహదారి ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా, భావోద్వేగ పరంగా దెబ్బతీస్తాయి. మనం చేసే తప్పుకు ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయి,చట్టం పై నమ్మకం కోల్పోతారు. నిబంధనల ఉల్లంఘన వల్ల జైలు శిక్ష లేదా లైసెన్స్ రద్దు అవుతుంది.నేరపూరిత కేసులు, చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి అనే విషయం ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇలా వదిలేస్తే భవిష్యత్తు తరాలకు సిస్టం పై నమ్మకం పోతుంది. ఫైన్ వేస్తే.. పైసలు కడతాం.. అనే ధీమా వాళ్లకు ఉన్నంతకాలం రోజు రోజుకు ప్రమాదాలు పెరుగుతాయే తప్ప ప్రజల్లో చైతన్యం రాదనేది పచ్చి నిజం.

**పరిష్కారం:**

ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం ద్వారా మాత్రమే ఈ ప్రతికూల







పరిణామాలను నివారించవచ్చు. రోడ్డు భద్రతతో పాటు సమాజం కోసం బాధ్యతతో నడుచుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా ఉండాలి.ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, లైన్ సూచనల ప్రాముఖ్యతను వివరించాలి.రహదారిపై ప్రాధాన్యతలు, రైట్ ఆఫ్ వే వంటి విషయాలపై స్పష్టత ఇవ్వాలి.అజాగ్రత్తగా నడపడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించాలి.

ఇతర వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలిగించకూడదనే బాధ్యతను గుర్తుచేయాలి.హెల్మెట్ ధరించడం, సీటు బెల్టులు ఉపయోగించడం వంటి సురక్షిత పద్ధతుల ప్రాముఖ్యతను చెప్పాలి. వేగం అదుపులో ఉండక పోతే ప్రమాదాలు జరిగే అవకాశాలను వివరించాలి.ఆ తర్వాత జరిగే పరిణామాల గురించి తెలపాలి. మద్యం లేదా మత్తు ద్రవ్యాల ప్రభావం రియాక్షన్ టైమ్ నిర్ణయశక్తిపై చూపించాలి.డ్రైవింగ్ స్కిల్స్ ట్రాఫిక్ అవగాహన కోసం శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.మెరుగైన సమాజం రహదారి నియమాలతో అన్ని వర్గాల ప్రజల కోసం భద్రత కల్పించేలా ప్రేరణ కలిగించాలి.ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వాహన చోదకుల తీరు, ట్రాఫిక్ మార్పుకు దోహదపడతాయి.

# కాంగ్రెస్ పార్టీకి షాక్



ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు. నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు. నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు,ఆఖరికి పోలీసులు కూడా రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలి చ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగ డుగునా ఆగ్రహావేశాలు పెల్లు బికాయి అని తెలిపారు.ఏడాది పొడవునా రాష్ట్ర మంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసన లతో హోరెత్తింది.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపు నిచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు.బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్గూరి వల్లప్ రెడ్డి,రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, మాద సుధాకర్ గౌడ్,రాయనబోయిన శ్రీను, కర్నాటి రవి కుమార్,బొడ్డుపల్లి కృష్ణ, వద్యా బాలు, తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారు శ్రీను, రవి, నాగరాజు, వంశీ, సైదులు, రమేష్, యాదయ్య, ప్రసాద్, ముత్త య్య, రమేష్, నరేష్, అంజి, నరహరి, శివ, శ్రీనాథ్, యాదయ్య, రమేష్,సైదులు, వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

# సామాజిక న్యాయం,రాజ్యాధికారమే లక్ష్యం

## ప్రజా రగ్ జోళ్ యాత్ర ప్రారంభించిన సేవాలాల్ సేన

టేకులపల్లి, డిసెంబర్ 8( జనం సాక్షి): సామాజిక న్యాయం, రాజ్యాధికారమే లక్ష్యంగా సేవాలాల్ సేన కదలాలని జాతీయ కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ధరావత్ ప్రేమ్చంద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ లు బంజారాలకు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని మహారాజ్ సేవాలాల్ ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. బంజారాలు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలని అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో గిరిజనులకు జరుగుతున్న దాడులు, అరికట్టాలని గిరిజన చట్టాలను పాలకులు కాలరాయకుండా చేస్తున్న కుట్రలు మానుకోవాలని కోరుతూ సామాజిక న్యాయం,రాజ్యాధికార లక్ష్యం పేరుతో సేవాలాల్ ఆధ్వర్యంలో సేన ప్రజ రగ్ జోళ్ యాత్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రారంభించారు. ఈ యాత్ర భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ మీదుగా కొనసాగి ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 26 న ముగుస్తుందని తెలిపారు. టేకులపల్లి సేవాఘడ్లో ప్రజా రగ్ జోళ్ యాత్రను




ప్రారంభించారు.ప్రేమ్ చంద్ మహారాజ్ రాష్ట్ర నాయకులు ఆంగోత్ రాంబాబు నాయక్ కు తిలకం దిద్ది ప్రారంభించారు. ప్రారంభసభ లో జాతీయ కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న గిరిజనులే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి పీఠం ఎక్కుతారని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించగా, సేవాలాల్ సేన నాయకులు దారావత్ ప్రేమ్చంద్ నాయక్, భూక్యా చిన్నబాబు నాయక్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జెఐహెచ్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎంకెఎం జఫర్

ములకలపల్లి, డిసెంబర్ 8 జనంసాక్షి:



ఇటీవలి కాలంలో దేశంలో విద్వేష, మతోన్మాద కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని జమాఅతె ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ జఫర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాథపురంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనాదిగా అన్యోన్యంగా, సామరస్యంగా, సోదరభావంతో జీవిస్తున్న దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి, విద్వేషం రెచ్చగొట్టి, ఒకరిపై ఒకర్ని ఉసిగొల్పి రాజకీయ లబ్ది పొందడంకోసం మతోన్మాద పార్టీలు బలంగా ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని దేశంపై రుద్దాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేశ ప్రజలు భాజపా కుయుక్తులను అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1947 కు ముందున్న ప్రార్థనాలయాల యథాతథ స్థితిని కొనసాగించాలన్న రాజ్యాంగ ఆదేశాన్ని, రిలీజియస్ వర్షిప్ యాక్ట్ 1991 చట్టాన్ని పాలకులు గౌరవించాలని, తెలియకపోతే భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని డాక్టర్ జఫర్ సూచించారు. సమావేశంలో జెఐహెచ్ రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్ , సీనియర్ జర్నలిస్టు యండి. ఉస్మాన్ ఖాన్ , హ్యూమన్ రైట్స్ డిపార్ట్ మెంట్ రాష్ట్ర డైరెక్టర్ డా. ఫసిఉల్లా, జబ్బార్ , జిల్లా అధ్యక్షులు ఫారూఖ్ యజ్దానీ, మునీబ్ అహ్మద్ ఖాన్ , షబ్బీర్ , రంజాన్ అలీ, యాఖూబ్ , నసీమా, వాజిద్ , జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ప్రాధాన్యత ఇస్తూ రెస్టారెంట్ నడిపించాలి

## -"మూవీ మహల్ రెస్టారెంట్" ప్రారంభించిన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి): క్వాలిటీ ప్రాధాన్యత ఇస్తూ రెస్టారెంట్ నడిపించాలని మునిసిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్, కోదాడ రోడ్డు లో బొల్లం నాగేంద్రబాబు యాదవ్ కొత్తగా ప్రారంభించిన మూవీ మహల్ రెస్టారెంట్ ను హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ కు అందరూ వస్తుంటారు కావున శుచి, శుభ్రత ఉండేలా చూసుకోవాలన్నారు. కస్టమర్లకు ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా, రోడ్డు సైడ్ కూడా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, రెండో వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంబయ్య, కాంగ్రెస్ పార్టీ 25వ వార్డు ఇన్చార్జి సులువ చంద్రశేఖర్, నాయకులు దగ్గుబాటి బాబురావు, కోడిమల లక్ష్మణ్, రెడపంగు రాము, అనీఫ్, దగ్గుబాటి రమేష్, ఆకుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొండయ్యకు ఘన సత్కారం

ములకలపల్లి, డిసెంబర్ 8 జనంసాక్షి:



ఏపీజీవీబీలో గత 20 ఏళ్ళుగా దినసరి వేతనంపై పనిచేసిన అలుగుల కొండయ్య బ్యాంకు యాజమాన్యం రెగ్యులర్ చేస్తూ జగన్నాధపురం ఏపీజీవీబీకి బదిలీ చేశారు. కొండయ్యను బ్యాంకు అధికారులు రెగ్యులర్ చేయడం పట్ల మున్నూరు కాపుసంఘం మండల గౌరవ అధ్యక్షుడు పువ్వాల మంగపతి, మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు, మండల కోశాధికారి ఆయితా శేషగిరిరావు, గ్రామకమిటీ అధ్యక్షులు బగ్గారపు సత్యనారాయణ, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి మిరియాల అవినాష్, మాజీ ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, పువ్వాళ్ల కొండలరావు, శెనగపాటి రవి, పుష్పాల హనుమంతరావు, ముదిగొండ శ్రీనివాసరావు, మిరియాల వెంకన్న, మేడిశెట్టి సూరయ్య, శెనగపాటి సీతారాములు, శెనగపాటి సుదర్శన్, పసుపులేటి శ్రీనివాసరావులు శాలువాతో కొండయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరుకాపు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# మంచిని అనుసరిద్దాం - చెడుపై పోరాడుదాం

◆ **సనాతనధర్మంపై సెమినార్ లో పల్లా కొండలరావు**



**బోనకల్, డిసెంబర్ 8, (జనంసాక్షి) :** ఏది సనాతనమో తేల్చితే మంచిని అనుసరించడానికి, చెడుపై పోరాడడానికి ప్రజలకు అవకాశం ఉంటుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సనాతనధర్మం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సనాతనం ముసుగులో మనుధర్మాన్ని రాజ్యాంగంగా తీసుకురావాలనే కుట్రలు భారతీయ సమాజానికి అత్యంత ప్రమాదకరమైన అంశంగా ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజలకు తమ ఇష్టం వచ్చిన మతవిశ్వాసాలను పాటించే హక్కు మన రాజ్యాంగం కల్పించిందన్నారు. బౌద్ధం, జైనం, అజీవిక భావనలు భారతీయ భావనలే అన్నారు. బౌద్ధ మతం పాటించిన అశోకుడు ఇతర మతాలను సమానంగా గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. మహాభారతంలో ఏ ఇతర ధర్మాలను ఆటంకపరచకపోవడమే ధర్మం అని చెప్పారన్నారు. వేదాలలో దైవ ప్రస్తావన లేదన్నారు. ధర్మం రకరకాలుగా ఉంటుందనీ కాల మాన పరిస్థితుల్లో అది పురోగమనం వైపు మారుతుందన్నారు. ప్రకృతి మొత్తం పదార్ధమయమనీ ప్రకృతి ధర్మాల ఆధారంగా మనిషి తన మేధస్సుతో అనేక వస్తువులు, సంపద సృష్టి జరుగుతుందన్నారు. సంపద సృష్టి సందర్భంగా మానవ సంబంధాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాల్సిన వ్యవస్థ కోసం కృషి చేయడమే అసలైన మానవీయ ధర్మమౌతుందన్నారు. ధర్మం అనేక రకాలుగా ఉంటుందనీ,కేవలం మత ధర్మాలనే ధర్మంగా ప్రచారం చేయడం అజ్ఞానం అవుతుందన్నారు. సనాతనం పేరుతో హిందూ మతంలో ముఖ్యంగా మనుధర్మం ప్రబోధించే కులవివక్షత, స్త్రీలపై ఆధిపత్యం, దురాచారాలు నేటికీ కొనసాగుతుండడం, కొంతమంది వాటిని కొనసాగించాలని చూడడం పట్ల ప్రజలు జాగరూకులై ఉండాలన్నారు. వీటిపై పోరాడిన వివేకానంద, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి, గురజాడ, పూలే, పెరియార్ భారతీయులు కారా అని ప్రశ్నించారు. వీరిలో బ్రాహ్మణులు కూడా ఉన్నారన్నారు. వీటికి ప్రస్తుతం ఉన్న రాజ్యాంగం అనుమతించదు కాబట్టే రాజ్యాంగం మార్పుపై చర్చలు, రచ్చలు జరుగుతున్నాయన్నారు. మరోవైపు దేశంలో కార్పొరేట్ సంస్థలు ప్రకృతి వనరులను విధ్వంసం చేస్తుంటే పాలకులు వారికి కొమ్ము కాస్తూ, ప్రజలను మూఢత్వం వైపు చూసేలా చేస్తున్నారన్నారు. దీనివల్ల దోపిడీ కొనసాగుతుందని, సమాజంలో విద్వేషాలు పెరిగితే పాలకులకు, దోపిడీ దారులకే ప్రయోజనమన్నారు. ప్రజలు మతవిశ్వాసాలను కలిగి ఉండడం సహజమనీ, మతవిద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరమన్నారు. సనాతన ధర్మం లోని మంచిని ఆచరించే వారికి, అనుసరిద్దామనుకునేవారికి కూడా మతోన్మాదులతో అత్యంత ప్రమాదమన్నారు. ప్రజలు కాపాడుకోవాల్సిన దర్మాలు ప్రకృతి వనరులను, మంచి ప్రవర్తనా ధర్మాలను మాత్రమేనన్నారు. మార్పును, అభ్యుదయాన్ని, పురోగమనాన్ని, సామరస్యాన్ని ఆటంకపరచే అధర్మ, అరాచకాలను ప్రజలందరూ ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మధిర డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీను,మర్రి తిరుపతిరావు, తుళ్ళూరు రమేష్, బోయినపల్లి కొండ, కొండేటి అప్పారావు, రచ్చా శివ, మచ్చ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ కోలాట బృందానికి రూ.50వేలు అందించిన కాంగ్రెస్ నాయకులు

**పెనుబల్లి, డిసెంబర్8(జనంసాక్షి)**

పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామం లో నూతనంగా ఏర్పాటైన సీతారామ కోలాట కమిటీ బృందం గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆదివారం రామచంద్ర రావు బంజర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, అలుగోజు చిన్న నరసింహస్వామి, స్థానికులు బీరప్ప ఆధ్వర్యంలో కోలాటం బృందానికి అయ్యే ఖర్చులు నిమిత్తం50,000/-50 వేల రూపాయలు అందించడం జరిగింది.

## వనజీవి రామయ్య ను కలిసిన జాకారం ప్రధాన ఉపాధ్యాయుడు మహమ్మద్ పాషా

**ఆళ్లపల్లి డిసెంబర్ 8 (జనంసాక్షి):**



పర్యావరణ పరిరక్షణ కోసం డబ్ల్యూ ఈ ఓ తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ , జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా ఏక భుక్త మండల దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే.దీక్ష ఆదివారం రోజు ప్రారంభమైన సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య ను ఖమ్మం లో వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. రామయ్య ను హృదయపూర్వకంగా సన్మానించి , వారిని కుశల ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.హెచ్ ఎం పాషా రామయ్య ను తన జాకారం పాఠశాలకు ఆహ్వానించారు.రామయ్య సమ్మతించారు.పాషా తను చేస్తున్న దీక్ష గురించి చెప్పి వారి ఆశీస్సులు తీసుకున్నట్లు చెప్పారు.గడిచిన రెండు సంవత్సరాలుగా తను చేసిన దీక్షలు , మొక్కలు నాటడం, భద్రాచలం అడవుల్లో విత్తనాలు చల్లడం మొదలైన కార్యక్రమాల గురించి రామయ్య కు పాషా వివరించారు. అనంతరం ప్రకృతి ప్రేమికులను ప్రకాష్ (వరంగల్), సంపత్ (ఖమ్మం) లను మిర్యాలగూడ ప్రకృతి ప్రేమికులు సందీప్, శ్రీనివాస్, కిరణ్,షేక్ రూహిధ్, సాయినాథ్ , సైదులు,పవన్, విష్ణు, రాజ , మనీ, వి.పవన్ తదితరులను సన్మానించడం జరిగిందని పాషా తెలిపారు.

# మేమెంత శాతం ఉన్నామో మాకంత వాటా ఇవ్వాల్సిందే

**బీసీ ఐక్యవేదిక భద్రాచలం**



**భద్రాచలం, డిసెంబర్ 8 (జనం సాక్షి):** రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి తాళ్ల రవికుమార్ బండ నాగేశ్వరరావు అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో (33 కులాల కన్వీనర్ల) వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాలనుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 %రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీంను వెంటనే తొలిగిచాలని ధీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులుబోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు కొమ్మనాపల్లి రమణ ఏకుల రామచంద్రరావు ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి**

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



**టేకులపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** సమగ్ర శిక్షా ఉద్యోగులు గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న రిలే నిరసన దీక్షలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ పాల్గొని వారికి మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ,సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈ లోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి ప్రధాన డిమాండ్లన్నిం టినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యా యునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమై న విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాల విద్యా బలోపేతం లో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షా శిబిరంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా ఎస్ఎస్సి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్,ప్రధాన కార్యదర్శి చందు భట్టు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్ధు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రామయ్య సేవలో ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్

భద్రాచలం, డిసెంబర్ 8 (జనం సాక్షి):

భద్రాచలం సీతారామచంద్ర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న లడ్డు, పులిహోర తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.. అలాగే మిథిలా ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున షెడ్డును కూడా ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్ రమా దేవి ఈ ఈ రవీంద్ర, ఏఈఓలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, వేద పండితులు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి

## రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని పాదయాత్ర చేసిన జె ఏ సి నాయకులు

## రోడ్డుపై గుంతలు కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని 12 కిలోమీటర్లు పాదయాత్ర

## రోడ్డుపై ఉన్న గ్రామాల నేతల సంఘీభావం..

ఆత్మకూరు ఎస్..
సూర్యాపేట నుండి దంతాలపల్లి ప్రధాన రహదారిపై గత మూడేళ్లుగా గుంటలు ఏర్పడడంతో ప్రమాదాల బారినపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు గుంతలు పూడ్చాలంటూ ఆత్మకూర్ ఎస్ మండల సామాజిక సేవ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేశారు. మండల పరిధిలోని కోటి నాయక్ తండా నుండి ముక్కుడుదేవుల పల్లి శివారు వరకు సుమారు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. గత మూడేళ్లుగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పట్టించుకోకపోవడం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నారని జెఏసి అధ్యక్షులు భూపతి రాములు అన్నారు. ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న రహదారి గుంతల పట్ల అధికారులు, పాలకుల నిర్లక్ష్యం తగదన్నారు. ఈ రహదారి పై వారానికి రెండు మూడు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని మరి కొందరు అంగవైకల్యం చెబుతున్నారని వాపోయారు. వెంటనే గుంతలుపూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టి




ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారులు పట్టించుకోనట్లైతే ఉద్యమాన్ని శాంతియుతంగా ఉధృతం చేస్తామన్నారు. కోటి నాయక్ తండ వద్ద ప్రారంభమైన %జీూజ% పాదయాత్రకు దుబ్బతండా ఎనుబాముల, నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద, పాతర్ల పహాడ్ స్టేజీల వద్ద ఆయా గ్రామాల ప్రజలు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలుపుతూ స్వాగతం పలికారు. పాదయాత్ర లో జేఏసీ నాయకులు దండా వెంకటరెడ్డి, గంపల కృపాకర్, దొంతగాని కర్ణాకర్,జలగం మల్లేష్, గుండు వెంకన్న, పందిరి మాధవరెడ్డి, మెడీ కృష్ణ,సాయికుమార్, గుండు రమేష్,లక్ష్మణ్, సంఘీ భావం తెలిపిన వారు మాజీ సర్పంచ్ జాటోతు రవీందర్, జాటోత్ పెద్ద శ్రీను,%జుఖఎం% డైరెక్టర్ అశ్లం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చందు నాయక్,సైదులు , సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గంట నాగయ్య సైదులు, ఉపేందర్ రెడ్డి, ఇర్మయ్య లు స్వాగత%శీ% పలికారు. జేఏసీ నాయకులను పూల మాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## మల్లేష్ స్వామి-గాయత్రి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పటం పూజ, అభిషేకం,అన్నదాన కార్యక్రమం..

గుర్రంపోడు (జనంసాక్షి):
గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన సింధు మొబైల్స్ ప్రొప్రైటర్ వడ్డేగోని మల్లేష్ స్వామి-గాయత్రి దంపతుల నివాసంలో ఆదివారం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పటం పూజ,అభిషేకం కార్యక్రమాలను గురుస్వాములు వెలుగు యాదయ్య,గోవర్ధనా చారి, సముద్రాల దైవాధీనం, పగిళ్ళ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప ఆంజనేయ స్వాములకు మల్లేష్ స్వామి- గాయత్రి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల నరసింహ గౌడ్ స్వామి, రావుల సైదులు గౌడ్(ఆర్.ఎస్)స్వామి,రావుల ఏడుకొండలు గౌడ్ స్వామి కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజనేయ స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగులవంచ తిరుపతిరావు..

గుర్రంపోడు (జనంసాక్షి):



గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నాగులవంచ తిరుపతిరావు ఎన్నికయ్యారు. ఆదివారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే, నాగార్జున సాగర్ ఇంచార్జ్ నోముల భగత్ కుమార్ హాలియాలోని ఆయన నివాసంలో నాగులవంచ తిరుపతిరావుకు గుర్రంపోడు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. తనకు గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దేవుడు విగ్రహాలను దొంగలించిన నిందితుడు అరెస్ట్

## - రూ.1.79 వేల నగదు, బైక్ స్వాధీనం

మిర్యాలగూడ, డిసెంబర్ 8 (జనం సాక్షి)
మిర్యాలగూడ మండలం యాదగారి పల్లి శివారులో గల శివాలయంలో జరిగిన ఉత్సవ విగ్రహాల దొంగతనం కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగతనం జన తీరు నిందితుని వివరాలు తెలిపారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన మంజీత్ సింగ్ మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీలో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నాడు. ఈనెల 6న సుమారు 11:30 గంటల సమయంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం గర్భగుడి ఇనుప కడ్డీలను తాలమును పగలగొట్టి అందులో ఉన్న ఉత్సవ విగ్రహాలు పార్వతి, శంకరుడు, చండీశ్వరుడు, షటారు తదితర వస్తువులను దొంగతనం జరిగినట్లుగా తమకు సమాచారం అందడంతో సంఘటనలోనికి వెళ్లి దొంగతనం జరిగిన తీరును పరిశీలించామన్నారు. వెంటనే రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ లోకేష్ తో కలిసి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు



చేశామన్నారు. ఈ క్రమంలో తగు విచారణ చేస్తున్న సమయంలో ఈరోజు ఉదయం ఆలగడప టోల్గేట్ వద్ద వాహనాలను తలఖీ చేస్తున్న తమ సిబ్బంది అనుమానాస్పదంగా ఒక వ్యక్తి కనబడడంతో అతనిని పట్టుకొని విచారించామన్నారు. తమ విచారణలో అతడు తన పూర్తి నేరాన్ని అంగీకరించాడు. అదేవిధంగా ఇతను ఈనెల 4న ఇందిరమ్మ కాలనీలో పట్టపగలు ఓ ఇంటిలో దొంగతనం చేసినట్లు అంగీకరించారు. ఈ దొంగతనంలో అతని నుండి లక్ష డెబ్బై తొమ్మిది వేల నగదు తో పాటు ఒక వాహనాన్ని స్వాధీనం పరుచుకున్నామన్నారు. కేసును త్వరితగతిన చేదించి నిందితుని పట్టుకున్నందుకు వన్ టౌన్ ఎస్ఐ సుధీర్ కుమార్, కానిస్టేబుల్, శ్రీనివాస్, హాలియా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రవికుమార్, పోలీసులను ఆయన అభినందించారు.

# రజకుల హక్కులు, అభివృద్ధి కోసం పోరాటం

## రజక సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి చిలకరాజు శ్రీను

నేరేడుచర్ల,డిసెంబర్ 08 (జనంసాక్షి)



రజకులలో ఐక్యత లేకపోవడంతో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రజకుల అభివృద్ధి గురించి పట్టించు కోవడంలేదని రజక సంక్షేమ సంఘం జిల్లా చిలక రాజు శ్రీను అన్నారు.ఆదివారం ఆయన నేరేడుచర్ల లో మాట్లాడుతూ రజకుల హక్కుల కోసం పోరాడుతున్న రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి సారధ్యంలో త్వరలో తెలంగాణ వ్యాప్తంగా రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన,రజకుల సంక్షేమం కోసం పోరాటం చేయడానికి భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రజక సంక్షేమమే లక్ష్యంగా ముప్పు బిక్షపతి తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర ను ప్రారంభిస్తున్నారన్నారు.

# మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు

## బాల్య మిత్రులకు తోడైన గురువు

## తోటి స్నేహితులకు ఆపద వస్తే ఆదుకోండి

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు : డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు,డిసెంబర్ 8,(జనం సాక్షి)
వారంతా చండూరు గాంధీజీ పాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులు 2011-12,10వ తరగతి బ్యాచ్, బాల్య మిత్రులలో చండూరు పట్టణానికి చెందిన ఆ అమ్మాయి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు కావడంతో తీవ్ర ఇబ్బందులతో



దుఃఖంలో ఉండడంతో గమనించిన బాల్య మిత్రులు,ఏ విధంగానైనా తమ స్నేహితురాలని ఆదుకోవాలని ఉద్దేశంతో దోమలపల్లి జ్ఞానేశ్వరికి సహాయం చేయాలని మంచి ఆలోచనతో, వచ్చిందే తడవుగా అందరూ కొన్ని 87 వేల రూపాయల డబ్బులను పోగు వీటన్నింటిని తీసుకొని తమ గురువైన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దగ్గరకు వెళ్లి విషయం వివరించగా,తాను తన గాంధీజీ ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయలను కలిపి మొత్తంగా ఒక లక్ష రూపాయలను జ్ఞానేశ్వరి ఇద్దరు కుమార్తెల పేరు మీదుగా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేద్దామని నిర్ణయించి,ఆదివారం రోజు గాంధీజీ విద్యాసంస్థల యందు లక్ష రూపాయల చెక్కును, 7 వేల రూపాయల నగదును గురుశిష్యులందరు కలిసి జ్ఞానేశ్వర్ కి అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థలు,గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని బాల్యంలో కలిసి చదువుకున్న స్నేహితులలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవాలని,దానికి ఎప్పుడూ నేను ముందుంటానని అన్నారు.జ్ఞానేశ్వరి ఇద్దరు పిల్లలను పదవ తరగతి వరకు మా గాంధీజీ ఫౌండేషన్ ఉచితంగా చదివిస్తుందని,ఆమె ధైర్యంగా జీవించాలని ఈ సందర్భంగా ఆమెను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,మాదగోని స్వామి, పులకరం వెంకన్న,సోము రవికుమార్,మన్నెం ప్రవీణ్,గురిజ శివ,బొమ్మరగోని ఉదయ్, విష్ణువర్ధన్ రెడ్డి,నాంపల్లి అశోక్, ఎర్రజెల్ల అనిల్,బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.